క్లుప్తంగా

ఘనంగా గంగమ్మ పొంగళ్లు


గంగమ్మతల్లికి పొంగళ్లు పెడుతున్న మహిళలు


ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): మండలంలోని చుంచులూరు పంచాయతీ గంగపాళెంలో గంగమ్మతల్లికి ఆదివారం పొంగళ్లు పెట్టారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారికి అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం నుంచి ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన బోనాలు తలపై ధరించి మహిళలు గంగమ్మతల్లి ఆలయం వద్దకు చేరుకున్నారు. గ్రామస్తులతో పాటు బంధుమిత్రులు, పరిసర గ్రామాల ప్రజలతో కలిసి అమ్మవారికి పొంగళ్లను నైవేద్యాలు సమర్పించారు.

పోలేరమ్మతల్లికి పొంగళ్లు


కలిగిరి: పోలేరమ్మ తల్లికి పూజలు చేస్తున్న భక్తులు

కలిగిరి: మండలంలోని కృష్టారెడ్డిపాళెంలో గ్రామదేవత పోలేరమ్మతల్లికి గ్రామస్తులు ఆదివారం భక్తిశ్రద్ధలతో పొంగళ్లు పెట్టారు. ఉదయం మహిళలు ఆలయం వద్దకు వెళ్లి సద్దిని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. మహిళలు డప్పు వాయిద్యాలతో ఊరేగింపు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం ప్రాంగణంలో సాముహికంగా పొంగళ్లు పెట్టి అమ్మవారికి సమర్పించారు.

నంది వాహనంపై కోటేశ్వరుడు


నంది వాహనంపై కోటేశ్వరుడు

సంగం: మండలంలోని దువ్వూరులో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అర్ధరాత్రి గంగా పార్వతి సమేత కోటేశ్వరుడు నంది వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఆలయంలోని పార్వతిదేవి, కోటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను ఆలయ ప్రధానార్చకులు శివకుమార్‌స్వామి నంది వాహనంపై ఉంచి విశేష పూలతో అలంకరించారు. అనంతరం గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. నంది వాహనంపై వచ్చిన దేవదేవేరులకు నైవేద్యాలు సమర్పించారు.

నేడు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పర్యటన

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సోమవారం మర్రిపాడు మండలంలో నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో పాల్గొంటారని ఆయన కార్యాలయం ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఉదయం 11 గంటలకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. సాయంత్రం 4.30 గంటల నుంచి అల్లంపాడు గ్రామ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.

రక్తదానం ప్రాణదానం


రక్తదానం చేస్తున్న యువకులు

సంగం: రక్తదానం చేయడం ఓ నిండు ప్రాణాన్ని కాపాడినట్లేనని నేస్తం ఫౌండేషన్ నిర్వాహకుడు నాయబ్ రసూల్ అన్నారు. మండలంలోని సిద్ధీపురంలో ఆదివారం నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామంలోని 50 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తాన్ని అందజేశారు. నాయబ్ రసూల్ మాట్లాడుతూ 18 ఏళ్లుగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మోటివేటర్ మధు, ఫౌండేషన్ ప్రతినిధి చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి

ఆత్మకూరు: విద్యార్థులు చిన్న వయసు నుంచే సైన్స్ పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని, సందేహాలు తీర్చుకోవాలని అదే వారి ఉజ్వల భవిష్యత్‌కు నాంది అవుతుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కేసీ కృష్ణయ్య అన్నారు. పట్టణంలోని గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో ఆయన ఆదివారం పాల్గొన్నారు. పలు విషయాలను వారికి తెలిపి సందేహాలను తీర్చారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఓంకారం శ్రీనివాసరాజు, రికార్డ్ అసిస్టెంట్ తనూజ తదితరులు పాల్గొన్నారు.

నాడు టెన్షన్.. నేడు ఇంటికే పింఛన్



- అప్పట్లో కొందరికే.. ఇప్పుడు అర్హతే ప్రామాణికం
- టీడీపీ పాలనలో ఇచ్చిన పింఛన్ల కంటే 50 శాతం అదనం
- తెల్లారేసరికి ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు ఇస్తున్న వలంటీర్లు

పింఛన్ అంటే అభాగ్యులకు సామాజిక భద్రత. బతుకు జీవనానికి ఆధారం. అవసాన దశలోని వృద్ధులు, ఏ ఆధారం లేని వితంతు, బతుకు కష్టంగా ఉండే దివ్యాంగులకు బుక్కెడు బువ్వ పెట్టే పింఛన్ కోసం నిర్భాగ్యులు గతంలో అల్లల్లాడిపోయారు. పింఛన్ మంజూరు కావాలంటే అప్పటి అధికార పార్టీ నాయకులు, అధికారుల చుట్టూ తిరిగినా ఆశ తీరేది కాదు. ఒక వేళ పింఛన్ మంజూరైనా తెచ్చుకునేందుకు వారం రోజుల పాటు పంచాయతీ కార్యాలయాల వద్ద పడిగాపులు పడాల్సిన పరిస్థితి. ఇప్పుడా ఆ రోజులు లేవు. ప్రభుత్వ ఉద్యోగి కంటే మిన్న ఒకటో తేదీ తెల్లారిసరికి వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి లబ్ధిదారుల చేతిలో పెట్టి.. వారి మోముల్లో ఆనందాన్ని చూస్తున్నారు.

కావలి: సమాజంలో ఆర్థికంగా అట్టడుగున ఉన్న పేదలకు ప్రభుత్వం ప్రతి నెలా అందించే ఆర్థిక సహాయమే పింఛన్లు. వృద్ధులు, వితంతు, దివ్యాంగులు, ఒంటరి మహిళ.. ఇలా పలు రకాల పింఛన్లు పేరుతో పేదలకు ప్రభుత్వాలు ప్రతి నెలా ఆర్థిక సహాయం చేస్తున్నాయి. చంద్రబాబు పాలనలో ఈ పింఛన్ల వ్యవస్థను భ్రష్టు పట్టించారు. 2004లో ముఖ్యమంత్రి అయిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి గతంలో టీడీపీ హయాంలో నెలకు రూ.75 చొప్పున ఆరు నెలలకొమారు ఇచ్చే పింఛన్‌ను రూ.200లకు పెంచి ప్రతి నెల ఠంచన్‌గా ఒకటో తేదీనే ప్రతి లబ్ధిదారుల ఇంటి వద్దకే ఇచ్చేలా చేశారు. ఇప్పుడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక పింఛన్‌ను రూ.2 వేల నుంచి ఏటా రూ.250 పెంచుకుంటూ ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటి వద్దనే ఇస్తున్నారు.

20 ఏళ్ల పింఛను కల నిజమైన వేళ

కావలి పట్టణంలోని 39వ వార్డు పరిధి మూర్తిశెట్టివారి వీధికి చెందిన పరిశిన ఈశ్వరమ్మ అనే 28 ఏళ్ల యువతికి శరీర అవయవాలు ఏవీ పనిచేయవు. కదల్లేదు. మాట్లాడలేదు. శారీరకంగా, మానసిక వికలాంగురాలు. తండ్రి చనిపోయాడు. తల్లి వృద్ధాప్యంతో మానసికంగా బలహీనంగా ఉండటంతో ఆమె పనులే ఆమె చేసుకోలేదు. దీంతో సోదరుడి భార్య అయిన వదిన ఆ యువతికి అన్ని సపర్యలు చేస్తోంది. ఈ దివ్యాంగురాలి పింఛన్ కోసం 20 ఏళ్లుగా ఆమె సోదరుడు నాయకుల కాళ్లు పట్టుకుని అడిగినా కనికరించిన పాపాన పోలేదు. ఆమె తల్లికి వితంతు పింఛన్ వస్తుందని, ఒక ఇంట్లో ఒకే పింఛన్ అంటూ ఈ దివ్యాంగురాలికి పింఛన్ ఇవ్వలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత గత ప్రభుత్వం అమలు చేసిన పింఛన్ పథకాన్ని మార్చేశారు. ఒక కుటుంబంలో వితంతు/ వృద్ధాప్య పింఛన్లు వస్తున్నా.. దివ్యాంగులు ఎంత మంది ఉన్నా.. అందరికీ పింఛన్ మంజూరు చేయాలని చెప్పారు. అయితే ఈ దివ్యాంగురాలికి పింఛన్ మంజూరు చేయడానికి ఆధార్‌కు ఆమె వేలి ముద్రలు పడడం లేదు. ఆధార్ కార్డు లేకపోవడంతో ఆమెకు సదరం సర్టిఫికెట్ తీసుకోలేకపోయింది. ఎట్టకేలకు ఆ వార్డు వలంటీరు తానే దగ్గరుండి తీసుకెళ్లి ఆమెకు ఆధార్ కార్డు తయారు చేయించింది. తీరా సదరం స్లాట్ బుక్ చేసుకునే సరికి కరోనా విపత్తు వచ్చి పడింది. ఎట్టకేలకు వలంటీర్ కృషితో ఈ ఏడాది జనవరి 1వ తేదీ నుంచి ఆమెకు నెలకు రూ.3,000 వంతున పింఛన్ మంజూరైంది. ఈ పింఛన్‌ను ప్రత్యేకంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వెళ్లి ఆమెకు అందించడంతో ఆ యువతి సంతోషంతో కన్నీరు పెట్టుకుంది. మానసిక పరిపక్వత లేకపోయినా.. తన సంతోషం తెలియజేసే హావభావాలు కనపరిచింది.






చంద్రబాబు పాలనలో అష్ట కష్టాలు

సామాజిక పింఛన్ లబ్ధిదారుల విషయంలో టీడీపీ ప్రభుత్వం మానవత్వాన్ని విస్మరించింది. 1994 నుంచి 2004 మే నెల, 2014 జూన్ నుంచి 2019 మే నెల వరకు పాలన సాగించిన చంద్రబాబు పింఛన్ దారుల పట్ల ఏ రోజు జాలి, దయ, కరుణ చూపించిన పాపాన పోలేదు. ఇచ్చేది అరకొర అయినా.. నెల నెల పింఛన్ తెచ్చుకోవాలంటే లబ్ధిదారులు నరకాన్ని చవిచూశారు. 1994 నుంచి 2004 మే మధ్య కాలంలో అయితే ఇచ్చే రూ.75 పింఛన్ కూడా ఆరు నెలలకు ఒకసారి, జన్మభూమి గ్రామ సభలు పెట్టి.. ఆ కార్యక్రమం అయిన చివరి గంటలో ఇచ్చిన చరిత్ర టీడీపీ ప్రభుత్వానిది. ఈ పింఛన్ కోసం వృద్ధులు, దివ్యాంగులు, వితంతు మహిళలు ఆ రోజంతా పడిగాపులు పడ్డారు. 2004లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన పింఛన్ పథకాన్ని కాపీ కొట్టి తిరిగి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మళ్లీ పింఛన్ లబ్ధిదారులకు చుక్కలు చూపించారు. గతంలో వైఎస్సార్ హయాంలో ఉదారంగా ఇచ్చిన పింఛన్లను చాలా వరకు తొలగించారు. ఇచ్చే పింఛన్లు కూడా ప్రతి నెల ఏ తేదీన ఇస్తారో.. ఎక్కడ ఇచ్చే వారో కూడా తెలియక అవ్వతాతలు, దివ్యాంగులు ఇబ్బందులు పడేవారు. వారి అవస్థలు చూసి సాధారణ ప్రజలు సానుభూతి చూపడం మినహా ఏమీ చేయలేని పరిస్థితి. ఇక కొత్త పింఛన్లు మంజూరు కావాలంటే తీసుకునే వారు చనిపోతేనే కొత్త వారికి అవకాశం వచ్చేది కాదు. కొత్త పింఛన్ కోసం అర్హత ఉన్న లబ్ధిదారులు తొక్కని గడపలేదు. మండల కార్యాలయం, మున్సిపాలిటీ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండేవారు. ఇవన్నీ ఒక ఎత్తైతే జన్మభూమి కమిటీల ఆమోదం ఉంటేనే కొత్త పింఛన్ మంజూరుకు అంతిమ అధికారం ఉండేది. తమ పార్టీ కండువా వేసుకుంటేనే పింఛన్ మంజూరు చేయించేవారు.

ప్రాంతం:	టీడీపీ హయాం	వైఎస్సార్‌సీపీ పాలన
కావలి పట్టణం	6,500 మంది	10,150 మంది
మండలం	5,600 మంది	7,919 మంది
మొత్తం	12,100 మంది	18,069 మంది






కావలి పట్టణంలోని 39వ వార్డులో దివ్యాంగురాలికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్

సీఎం వైఎస్ జగన్ పాలనలో..

రాష్ట్రంలో ముఖ్యమంత్రి అయిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన ప్రారంభం నుంచే పింఛన్ పథకాన్ని లబ్ధిదారులకు వరంగా మార్చారు. గ్రామ/వార్డు సచివాలయాల వ్యవస్థ, అనుబంధంగా వలంటీర్లు వ్యవస్థను ఏర్పాటు చేశారు. కావలి పట్టణంలో 530 మంది, మండలంలో 270 మంది వలంటీర్లు ద్వారా పింఛన్లు వ్యవస్థను పటిష్ట పరిచారు. 'వైఎస్సార్ పింఛన్ కానుక' అనే పేరుతో ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్ నగదు అందేలా చేస్తున్నారు. వలంటీర్లు తమ పరిధిలో ఉన్న 50 ఇళ్లలో నివసిస్తున్న కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి, వారిలో ప్రభుత్వ పథకాలకు అర్హులు ఉంటే అక్కడికక్కడే నమోదు చేస్తున్నారు. ఆటోమేటిగ్గా ఆ పథకంలో లబ్ధిదారులు కావాలంటే ప్రభుత్వానికి అందజేయాల్సిన వివరాలను సేకరిస్తారు. పింఛన్లు మంజూరు కాగానే వలంటీర్లు లబ్ధిదారులకు సమాచారం ఇస్తారు. ఇక గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శుల ఖాతాలకు పింఛన్లు సొమ్మును జమ అవుతాయి. ప్రతి నెల 1వ తేదీ ఉదయం నుంచే వలంటీర్లు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పింఛన్ సొమ్మును అందిస్తున్నారు. పింఛనుదారులు పింఛన్ మంజూరు కోసం, పింఛన్ నగదు అందుకోవడానికి ఎవరి చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన అవసరం లేదు. అంతా ఇంటికే వచ్చి అందించే పటిష్టమైన వలంటీర్ వ్యవస్థను సీఎం జగన్ ఏర్పాటు చేయడంతోనే సాధ్యమైంది. టీడీపీ హయాంలో ఇచ్చే రూ.1,000 నుంచి రూ.2 వేలకు పెంచి, ప్రతి ఏటా మరో రూ.250 పెంచుకుంటూ పింఛన్‌ను అందిస్తున్నారు.

వృథాగా సాగునీరు

- నక్కలగండి చెరువు నీటి విడుదలపై రైతుల ఆగ్రహం
- ఇరిగేషన్ అధికారుల తీరుపై నిరసన


నక్కల గండి నుంచి వృథాగా పోతున్న నీరు

ఉదయగిరి/వరికుంటపాడు: వరికుంటపాడు మండలంలోని నక్కలగండి చెరువు నుంచి నీటిని ఆదివారం కాలువల ద్వారా దిగువకు వదిలి వేశారు. ప్రస్తుతం ఆయుకట్టులో ఏ పంటలు సాగు లేకపోయినా నీటిని విడుదల చేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువులో నీరు ఎక్కువగా ఉన్నందున చేపల పెంపకందార్లు ఇరిగేషన్ అధికారులతో లోపాయకారి ఒప్పందం కుదుర్చుకొని నీటిని విడుదల చేస్తున్నారని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువు కింద సుమారు 1,200 ఎకరాల ఆయుకట్టు ఉంది. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా కురవడంతో పూర్తిగా నీరు చేరింది. చెరువులో నీరు పుష్కలంగా ఉంది. ఈ చెరువులో గిరిజనుల పేరుతో ఉన్న సొసైటీ ద్వారా కొంత మంది రాజకీయ పెద్దలే చెరువులో చేపలు పెంపకం చేస్తుంటారు. ఈ నేపథ్యంలో చెరువులో నీరు ఎక్కువగా ఉండడంతో చేపలు పట్టుకునేందుకు వీలుకాక పోవడంతో కొంత మేర నీరు తగ్గించేందుకు రైతుల ప్రమేయం లేకుండా నీరు వదిలి వేస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం వెనుక ఇరిగేషన్ అధికారుల ప్రమేయం ఉండొచ్చని భావిస్తున్నారు. ఇప్పుడు నీటిని వృథాగా వదలి వేస్తే వచ్చే సీజన్‌లో పైర్లు వేయలేమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువులో నీరు ఉండడంతో సుమారు 15 గ్రామాలకు పైగా భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండి వేసవిలో కూడా బోర్లలో నీరు తగ్గలేదు. వెంటనే నీరు విడుదల నిలుపుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వారం రోజుల క్రితం గండిపాళెం రిజర్వాయర్ నుంచి కూడా ఇదే తరహాలో నీటిని విడుదల చేయడం, రైతులు ఆగ్రహించడంతో అధికారులు వెంటనే నీటి విడుదల ఆపు చేశారు. అదే తరహాలో నక్కలగండిలో చోటు చేసుకోవడంపై ఇరిగేషన్ అధికారుల తీరుపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నక్కలగండి చెరువు నీటి విడుదలపై వింజమూరు డీఈఈ రవి కుమార్‌ను వివరణ కోరగా, షట్టర్లు లీకేజీతో నీరు వృథాగా పోతుందని, ఏఈ అందుబాటులో లేనందున సోమవారం లోపు లీకేజీని అరికట్టతామని చెప్పారు.

నేడు ఆర్డీఓ కార్యాలయంలో స్పందన

ఆత్మకూరు: ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు రెవెన్యూ డివిజన్ స్థాయిలో స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ సాధు కరుణకుమారి ఆదివారం తెలిపారు. స్పందనలో డివిజన్ స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా పాల్గొని వారి శాఖలకు చెందిన అర్జీలను ప్రభుత్వ నిబంధనల మేరకు లబ్ధిదారులకు సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని ఆమె కోరారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

ఆత్మకూరురూరల్: తహసీల్దారు కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తహసీల్దారు లక్ష్మీ నరసింహం, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ వేర్వేరు ప్రకటనల్లో ఆదివారం తెలిపారు. మండల స్థాయిలో అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొని ప్రజల నుంచి వచ్చే వినతులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంతృప్తికర స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.


కలిగిరిలో...

కలిగిరి: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎంపీడీఓ ఆర్ కళాధర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారన్నారు.

జలదంకిలో..

జలదంకి: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పద్మావతి ఆదివారం తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని ఆయా శాఖల పరంగా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

బీజేపీ పాలనా వైఫల్యాలను ఎండగట్టాలి


మాట్లాడుతున్న మూలి వెంగయ్య

ఆత్మకూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను, అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను గ్రామ స్థాయి నుంచే ఎక్కడికక్కడ ఎండగట్టాలని సీఎం నేత మూలి వెంగయ్య పిలుపునిచ్చారు. ఆత్మకూరు నియోజకవర్గ స్థాయి సీపీఎం కార్యకర్తలు, ముఖ్య నాయకులు, కార్యవర్గ సభ్యులకు ఆదివారం పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో శిక్షణ తరగతులు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, ప్రత్యేక రైల్వేజోన్, పోలవరం నిధుల మంజూరు తదితర అంశాలపై రాష్ట్ర స్థాయిలో సీపీఎం పోరాటాలు చేస్తోందన్నారు. తొలుత పార్టీ కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గంటా లక్ష్మీపతి, డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జానపదాలను కాపాడుకోవాలి

- తెలుగు భారతి ఆధ్వర్యంలో మంచి మాట

ఆత్మకూరు: మన సంస్కృతి సంప్రదాయాలను పాటల రూపంలో అర్థమయ్యే రీతిలో వివరించే జానపద కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని పలువురు వక్తలు అన్నారు. తెలుగు భారతి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని మేధా పాఠశాలలో ప్రతి నెలా మొదటి ఆదివారం నిర్వహించే మంచి మాట కార్యక్రమం నిర్వహించారు. సమితి కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జానపదాలను చిన్న వయసు నుంచే పిల్లలకు నేర్పించడం మన ఆచారంగా వస్తోందన్నారు. లాలి పాటలు, జోలపాటలు, దీవెనలు, తదితర జానపదాలు మనకు చిరపరిచితమేనన్నారు. అంతరించిపోతున్న జానపద గేయాలను ఈ తరం యువతకు నేర్పుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సేవా సమితి అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు ఎస్‌వీ రమణయ్య, చలమయ్య, సుబ్బరాయుడు, యానాదిరెడ్డి, కొల్లా వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, నారాయణరావు, రవీంద్రకుమార్, రామయ్యస్వామి, టీసీ సుబ్బయ్య, శ్రీనివాస రాజు, మల్లికార్జున ఉన్నారు.

శ్మశానంలో బోరు ఏర్పాటు


శ్మశాన వాటికలో బోరుకు హెడ్‌సెట్ ఏర్పాటు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): మండలంలోని బూదవాడ పంచాయతీ మజరా కృష్ణాపురం బీసీ కాలనీ శ్మశాన వాటికలో ఆదివారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా బోరు ఏర్పాటు చేశారు. బూదవాడ పంచాయతీ పరిధి తిమ్మాయిపాళెంలో నాగారపమ్మ దేవస్థానం వద్ద చాలా రోజులుగా నిరుపయోగంగా ఉన్న బోరుకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బేరి రామ్మోహన్‌రెడ్డి, ఓంకారం శివసాయికుమార్ రాజు, సిద్ధగుంట రామకృష్ణారెడ్డి, అబ్దుల్లా పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి దూడ మృతి

కొండాపురం: మండలంలోని గొట్టిగుండాలలో పంచాయతీ మోటారుకు ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లు తగిలి దూడ మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన చింతా వరమ్మకు చెందిన దూడ నేలపై పడి ఉన్న విద్యుత్ వైర్లకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది.

జూదరుల అరెస్ట్

జలదంకి : మండలంలోని జలదంకి, చామదలల్లో పేకాట స్థావరాలపై ఎస్సై వీరేంద్రబాబు తన సిబ్బందితో కలిసి ఆదివారం దా డులు చేశారు. జలదంకిలో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.4,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. చామదలలో ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.4,800 నగదును స్వాధీనం చేసుకున్నారు.

ఊరూరా ఎమ్మెల్యే జన్మదిన సంబరాలు


ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు, కార్యకర్తలు


కావలి: ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా రక్తదానం చేస్తున్న అభిమానులు


బిట్రగుంట: బోగోలు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న అభిమానులు, కార్యకర్తలు


కావలి రూరల్: హెల్త్ సెంటర్‌కు నిత్యావసర సరుకులు అందిస్తున్న రైస్‌మిల్లర్లు


పిల్లలకు కేక్‌ను తినిపిస్తున్న ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి

కావలి: కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆయన అభిమానులు నియోజకవర్గం వ్యాపంగా సంబరాలు నిర్వహించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, అభిమానులు భారీ గజమాలలు, శాలువాలతో ఎమ్మెల్యేని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం ఆర్‌ఎస్సార్ కల్యాణ మండపంలో అభిమానులు ఏర్పాటు చేసిన మ్యూజికల్ నైట్ అలరించింది. ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పార్టీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనుమర్లపూడి వెంకట నారాయణ, జనిగర్ల మహేంద్ర యాదవ్, కాటా శ్రీనివాసులురెడ్డి, కుందుర్తి కామయ్య, గంధం ప్రసన్నాంజనేయులు, పందిటి కామరాజు, ఈతముక్కల మురళీరెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, పుల్లా శ్రీనివాసులురెడ్డి, వేమిరెడ్డి విజయ్‌కుమార్ రెడ్డి, పానుగోటి అనురాధ, నాగేశ్వరమ్మ, కనుపర్తి రాజశేఖర్, నెల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో..

బిట్రగుంట: బోగోలులో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ, నాగులవరం పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను అభిమానులు హోరెత్తించారు. ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తూపిరి పెంచలమ్మ, పత్రి అంకులయ్య, తుమ్మల రమణయ్య, మేకల శ్రీనివాసులు, మునగాల జానార్దన్‌రెడ్డి, నాయబ్ రసూల్, పాపయ్య, సుందరరాజ్, శేఖర్, షమీవుల్లా, శ్రీనివాసులు, పత్రి రాఘవ, దాసరి సురేష్, సాగర్, ఎండ్లూరి శ్రీనివాసులు, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కావలి రూరల్‌లో..

కావలిరూరల్: ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆదివారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈతముక్కల బాలమురళీరెడ్డి మండలంలోని రూరల్ హెల్త్ సెంటర్‌లో కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. వారికి 6 నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కుందుర్తి శ్రీనివాసులు, ప్రవీణ్‌రెడ్డి, జయరామిరెడ్డి, వేణు, పద్మనాభరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వెంకారెడ్డి, మాల్యాద్రిరెడ్డి, హెల్త్‌సెంటర్ నిర్వాహకులు సిస్టర్ జసింతామేరి, జనోవా తదితరులు పాల్గొన్నారు.

అల్లూరులో..

అల్లూరు: ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో అభిమానులు ఆదివారం సంబరంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేశారు. భారీ బాణసంచా కాల్చారు. భారీ కేక్‌ను కట్ చేసి వేడుకలను నిర్వహించారు. స్థానిక కోనేటిమిట్ట సెంటర్‌లో అల్లూరు-1 సచివాలయ కన్వీనర్ షేక్ జంషీర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

చైల్డ్ ఆశ్రమంలో అన్నదానం

మండలంలోని గోళ్లపాళెం చైల్డ్ ఆశ్రమంలో ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలతో కలిసి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు అందించారు. బాగా చదివి మంచి పేరు తీసుకునిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, షేక్ ఉస్మాన్, దైవాదీనం, తాండ్ర మల్లి, మేడా మాధవ్, మధురెడ్డి, పోలయ్య, సుధ, అమ్ములు, డేవిడ్, నరసింహారావ్, పాల్గొన్నారు.